
# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 27 డిసెంబర్ 2024 : పేజీలు 8


## వైఎస్ఆర్‌టిఏ క్యాలెండర్ ఆవిష్కరించిన వైయస్ జగన్




పులివెందుల మేజర్ న్యూస్ వైయస్సార్ టి ఏ పులివెందుల రీజియన్ ఆధ్వర్యంలో వైయస్సార్ టి ఏ 2025 నూతన క్యాలెండర్, డైరీలను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ఉదయం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయుల పలు సమస్యలను జగన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమం లో. వై ఎస్ ఆర్ టి ఏ రాష్ట్ర నాయకులు సి కే వెంకటనాథ్ రెడ్డి, జి.సురేష్ రెడ్డి, జగన్ రెడ్డి ...జిల్లా నాయకులు ఏస్. అమర్నాథ్ రెడ్డి, పి. వెంకట రెడ్డి,జి.ఓబుల్ రెడ్డి, కె. ప్రభాకర్ రెడ్డి,వి వి పవన్.. ఎన్ మదార్ వల్లి , పద్మనాభ రెడ్డి మండల నాయకులు శ్రీనాథ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, మహేశ్వర రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు

## హత్య కేసులో నిందితులు అరెస్ట్


### డిఎస్పీ యం.ఆర్ కృష్ణమోహన్




గాలివీడు, మేజర్‌న్యూస్ మండలంలోని బోరెడ్డిగారిపల్లి వద్ద గత రెండు రోజుల క్రితం కళాకారుడు సత్యన్న అలియాస్ వెంకటరమణ హత్యకేసులో ఏ1 తండ్రి వెంకట రమణారెడ్డి, ఏ2,ఏ3 కుమారులు శివశంకర్ రెడ్డి, రామాంజులు రెడ్డిను గురువారం గరుగుపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేసినట్లు రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్ కృష్ణమోహన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలపరిధిలోని బోరెడ్డిగారిపల్లి గ్రామ కస్పాలో పెద్ద ఖర్మ సందర్భంగా కీచకవధ వీధి నటకం ప్రదర్శించారు. ఆసందర్భంలో వెంకట్రామిరెడ్డి కీచకుని పాత్ర పోషించగా,తలారి పాత్రలో సత్యన్న అలియాస్ వెంకటరమణ పోషించారు. నాటకం ప్రదర్శించే సందర్భంలో ఇరువురి మధ్య మనస్పర్థల కారణంగా గొడవ మొదలయ్యింది. ఈ గొడవ విషయంలో గ్రామంలో ఉన్న పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. గొడవ సద్దుమణ గక పోవడంతో ఇరువురి మధ్య వాగ్వివాదం హెచ్చుమీరి నాటకం మాధ్యలోనే ఆపి వేశారు. ఈక్రమంలో సత్యన్న, రామణారెడ్డిలు తిరుగుప్రయణం అయ్యి బోరెడ్డిగారిపల్లి బస్ స్టాప్ వద్దకు రాగానే కోపం పెంచుకున్న వెంకటరమణారెడ్డి సత్యన్న తలపై బండరయితో బలంగా కొట్టడంతో సత్యన్న అక్కడికక్కడే మృతి చెందాడు.వెంటనే ముద్దాయి వెంకటరమణా రెడ్డి తన కుమారులకు ఫోన్ చేసి సంఘటన స్థలానికి పిలిపించుకుని తమ సొంత ఆటోలో సత్యన్న మృతదేహాన్ని వేసుకుని సమీపంలోని మంగళపల్లి గుట్టవద్ద పడవేసినట్లు, ఈహత్యను తామే చేసినట్లుగా ముద్దాయిలు డీఎస్పీ ఎదుట అంగీకరించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదుచేసి ముద్దాయిలను కోర్టుకు హాజరుపర్చనున్నట్లు పోలీసులు తెలిపారు.

## విష ప్రచారాలు మానుకోవాలి

### సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి



వేంపల్లి మేజర్ న్యూస్ : ఏబీఎన్ టీవీ ఫైవ్ చానళ్లు చౌకబారు రాజకీయాలు మానుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి హితవు పలికారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడానికి వచ్చిన వేలాదిమంది కార్యకర్తలు ప్రజలు ఊహించిన విధంగా తరలి వచ్చారని ఆయన ఫోటో కోసం కరాచాలనం కోసం విపరీతంగా జనాలు ఎగబడ్డారని వారిని పోలిసులు కట్టడి చేసే సమయంలో అద్దాలు విరిగాయన్నారు ఆ సమయంలో తాను కూడా అక్కడే ఉన్నానని అన్నారు. వాస్తవాలు తెలియకుండా ఎబిఎన్ టివి5 లలో జగన్ మోహన్ రెడ్డిపై దాడి జరిగినట్లు ట్రోలింగ్లు రావడం విడ్డూరం అన్నారు. నిన్న పులివెందుల నియోజకవర్గం తాతీరెడ్డిపల్లెకి చేరు కోవడానికి ఏడు గంటల సమయం పట్టిందని కేవలం 25 కి. మీ ఉన్న ఆ గ్రామానికి 6లో

## రాజంపేటకు సంక్రాంతి అల్లుడెవరు?

**అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు తయారైంది రాజంపేటలో టిడిపి పరిస్థితి. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోనే మొట్టమొదటిగా టిడిపి గెలిచే సీటు రాజంపేట అని గట్టి నమ్మకంతో ఉన్న తెలుగు తమ్ముళ్లకు అధిష్టానం ఇచ్చిన షాక్ తో వైసీపీ గెలిచిన 11 స్థానాలలో రాజంపేట కూడా ఒకటిగా నిలిచింది. అయితే ప్రస్తుతం ఇక్కడ వైసిపి ఎమ్మెల్యే ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రం సంక్రాంతికి ఇంటికి వచ్చే వాళ్ళకి నియోజకవర్గాలలో గుంతలు కనిపిస్తే ఎమ్మెల్యేలను బాధితులను చేస్తాం అంటూ గమ్మత్తైన వార్నింగ్ ఇచ్చాడు. మరి రాజంపేటలో టిడిపికి ఎమ్మెల్యే లేడు. అధిష్టానం నిర్లక్ష్య ధోరణితో ఇక్కడ నాయకులు ఎవరికి వారే యమునా తీరే అనేలా వ్యవహరిస్తున్నారు. మరి ఇక్కడ రోడ్లు బాగా లేకపోతే ఎవరిని బాధలను చేస్తారో చూడాలని తెలుగు తమ్ముళ్లు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.**

**రోడ్లు బాగలేకుంటే ఎంఎల్ఏలు బాధ్యులు అంటున్న సీఎం**
**రాజంపేటలో అధికార పార్టీ ఎమ్మెల్యే లేకపాయె!**
**మరి అధికార పార్టీలో రోడ్లు బాగా లేకపోతే బాధ్యులు ఎవరు?**
**సంక్రాంతి కైనా రాజంపేట విషయంలో స్పష్టత వచ్చేనా!**
**నాయకుల మధ్య చిచ్చుపెట్టి చోద్యం చూసేనా?**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ సంక్రాంతికి ఊరి కి వచ్చిన వాళ్ళు రోడ్లు బాగాలేవు అంటే ఎమ్మెల్యేలు బాధ్యులు అవుతారు. వారిపై చర్యలు తప్పవు అంటూ భారీ డైలాగుని రాష్ట్ర ముఖ్య మంత్రి చెప్పేశారు. అయితే అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నచోట ఈ వార్నింగ్ కొంచెం పని చేస్తుందేమో కానీ అసలు అధికార పార్టీకి ఎమ్మెల్యేనే లేని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ వార్నింగ్ ఎవరికి పని చేస్తుందో అని తెలుగు తమ్ముళ్లు తల గోక్కుంటున్నారు. ఎందుకంటే రాజంపేట అసెంబ్లీ విషయంలో టిడిపిని చక్కదిద్దేందుకు అధిష్టానం ఎటువంటి ఆలోచన చేయలేదని ఇక్కడి నాయకుల మధ్య ఉన్న విభేదాలను చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది. ప్రస్తుతం ఒక నాయకుడు నేను ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయాను కాబట్టి నేనే అసెంబ్లీ ఇంచార్జ్ అని చెప్పుకుంటున్నారు. అలాగే గతంలో ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తున్న మరొక నాయకులు ఇప్పటికీ అఫీషియల్ గా తానే ఇంచార్జ్ అంటూ ఆయన పని ఆయన చేసుకుంటున్నారు. ఇక రాజంపేట పార్లమెంటుఅధ్యక్షులుగా ఉన్న నాయకులు జిల్లా అధ్యక్షులు హెూదాలో తన పని తాను చేసుకుపోతున్నారు. రాజంపేటలో ఉన్న గందలగోల పరిస్థితిని అంచనా వేస్తూ అధికారులు మాత్రం జిల్లా అధ్యక్షుని సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ముఖ్యమంత్రి స్వయానా చేసిన ప్రకటన విషయంలో మాత్రం అంతా తికమక ఏర్పడింది. ఇంతకీ రాజంపేట నియోజకవర్గంలో సంక్రాంతికి గుంతలు కనపడితే మరి ఎవరిని బాధ్యతలు చేస్తారు అన్నదే ఇక్కడ మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అధికారం వచ్చి ఆరు నెలలు దాటిన రాజంపేట సమస్యకు పరిష్కారం లభించలేదు. లభిస్తుందని ఆశగా ఎదురు చూస్తున్న నాయకులకు గాని కార్య కర్తలకు కానీ నిరాశే ఎదురవు తుంది. మరి అభివృద్ధి జరగాలంటే స్పష్టం గా ఒకరికి రాజంపేట అసెంబ్లీ పగ్గాలు అధి ష్టానం కేటాయిస్తేనే సాధ్యం. పరిగెత్తమని చెప్పి పరిగెత్తేం దుకు స్థలం ఇవ్వని తీరులా అధిష్టానం ఆలోచనలు ఉన్నాయని, రోజు రోజుకి రాజంపేటలో టిడిపి పరిస్థితి మూడు కుంపట్లు, ఆరు తగాదాలు అన్నట్లు ఉన్నా పసుపు దళ నాయకుడికి రాజంపేట పై దృష్టి పెట్టేందుకు తీరిక లేదేమో అని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి పెద్ద సార్ ఇచ్చిన స్టేట్మెంట్ విషయంలో రాజంపేట నియోజకవర్గంలో ఎవరిని బాధ్యులు చేస్తే వారే అధికార పార్టీకి సంబంధించి నియోజకవర్గ అనధికార ఎమ్మెల్యే అని పలువురు చమత్కరించుకుంటున్నారు.

## విద్యుత్ అంతరాయంతో సెమిస్టర్ పరీక్ష వాయిదా

**బ్రేకర్‌లో బల్లులు పడటం వల్ల కరెంట్ పోయిందన్న విద్యుత్ సిబ్బంది**
**బల్లుల వల్లే కరెంట్ పోయిందని చెప్పలేమన్న ఎడి నాగేంద్ర**
**అయోమయంలో ట్రిపుల్ ఐటి యాజమాన్యం, విద్యుత్ అధికారులు**

వేంపల్లె మేజర్ న్యూస్:ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటి లో విద్యుత్ అంతరాయంతో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్ష వాయిదా పడింది. ఆర్కేవ్యాలీ డైరెక్టర్ తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. గురువారం తెల్లవారుజామున రెండు గంటల నుండి ఉదయం 8 వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. దీంతో ఇడుపులపాయలో చదువుతున్న ఆర్కే వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు దాదాపు 8600 మంది ఉన్నారని వారు చాలా ఇబ్బందులకు ఎదుర్కొన్నారని తెలిపారు. క్వార్టర్స్‌లో అధ్యాపకులు ఇతర ఉద్యోగులు చెందిన 300 కుటుంబాలు ఉన్నాయి. సుమారు 6 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థులు, కుటుంబాల్లో నివాసముంటున్న చిన్నపిల్లలు ఇబ్బందులు పడ్డారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఉండగా విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ఆన్లైన్ కారణంగా పరీక్షలను మధ్యాహ్నానికి వాయిదా వేయడం జరిగిందన్నారు. ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు ట్రిబుల్ ఐటీలలో ఆన్లైన్ విధానం ఉండడంతో ఇక్కడ ఉన్న విద్యుత్ సరఫరా సమస్యతో నాలుగు ట్రిబుల్ ఐటీలలో ఉదయం జరగాల్సిన పరీక్ష మధ్యాహ్నానికి వాయిదా వేయడం జరిగింది అన్నారు. గత ఆదివారం కూడా అర్ధరాత్రి సమయంలో సుమారు మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. గతంలో ఇలా ఎన్నడూ కరెంటు కోతకు గురి కావడం లేదని ఈ వారంలోపే రెండు దపాలుగా విద్యుత్తు అంతరాయం జరగడం పలు అనుమానాలకు దారి చూస్తుందని తెలిపారు. ఈ విషయంపై విద్యుత్ ఉన్నతాధికారులకు తెలుపగా సమస్యను కనుక్కొని ఉదయం ఎనిమిది గంటలకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధించారు. ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. వర్షం కారణంగా డిస్క్ కాలిపోవడం, బ్రేకర్ లో బల్లులు పడడంతో ఈ సమస్య తలెత్తిందని దీంతో ఎన్ని సార్లు ప్రయత్నించిన లైను ట్రిప్పు కావడం జరుగుతోందని విద్యుత్తు ఉన్నతాధికారులు వివరించారు.

## లింగమూర్తి స్తూపం ఆవిష్కరణ,బహిరంగ సభను జయప్రదం చేయండి

చింతకొమ్మదిన్నె : మేజర్ న్యూస్, ఇటీవల మరణించిన లింగమూర్తి స్మారక స్తూపం ఆవిష్కరణ,బహిరంగ సభను జయప్రదం చేయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సీకే దిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్ కోరారు.రేపు నగరంలోని ఎర్రముక్కపల్లి రైల్వే వంతెన సమీపంలోని విశ్వనాథపురం హిందూ స్మశాన వాటికలో జరుగు లింగమూర్తి స్మారక స్తూపం ఆవిష్కరణ, బహిరంగ సభలో పాల్గొని లింగమూర్తికి నివాళి అర్పించాలని కోరారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగమూర్తి నేటితరం, భవిష్యత్తు రాజకీయ నాయకులకు ప్రజాప్రతినిధులకు ఆదర్శప్రాయుడని,తన ఊహ తెలిసింది మొదలుకొని,శ్వాస విడిచేంతవరకు ఎర్ర జెండా నీడలో సుమారు 60 సంవత్సరాల పాటు నిబద్ధతతో పనిచేసిన ఉద్యమ నాయకుడని ఆయన అభివర్ణించారు. ఆయన స్మారక స్తూపం ఆవిష్కరణ, బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ హెూం మంత్రి ఎం వి మైసూరారెడ్డి, సిపిఎం మాజీ మంత్రి పెనుమల్లి మధు, ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి, కడప జిల్లా టిడిపి బాధ్యులు శ్రీనివాసరెడ్డి, ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్,గాలి చంద్ర హాజరవుతున్నారని, ఆయన తెలిపారు. జిల్లా నలుమూలల ఉన్న లింగమూర్తి ఆప్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తనతో కూడా పనిచేసిన ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, బందు మిత్రులు అందరూ లింగమూర్తి స్మారక స్తూపం ఆవిష్కరణ సభలో పాల్గొ ని నివాళులర్పించి, సభను జయప్రదం చేయాలని ఆయన ఆహ్వానించారు. కార్యక్రమంలో రమేష్, విజయ్,రవి,షఢక్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలి




తొండూరు మేజర్‌న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ నదస్సుల ద్వారా భూ వివాద సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని తహసిల్దార్ బి రామచంద్రుడు అన్నారు. మండలంలోని ఇనగలూరు గ్రామంలో గురువారం పంచాయతీ ఆఫీస్ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వివాదాలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులల్లోనూ సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అధికారులు సిబ్బంది అంకితభావాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా రెవిన్యూ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో రీసర్వే డ్యూటీ ఇ రాజేశ్వరి ఆర్ఐ ఏసోబు వీఆర్ఓ నరహరి రైతులు పాల్గొన్నారు

## బిజెపి మండల అధ్యక్షునిగా నారిశెట్టి నాగేంద్ర



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షునిగా నారిశెట్టి నాగేంద్ర ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు ప్రస్తుత సంస్థాగత ఎన్నికల ప్రముక్ పుప్పాల శ్రీనాథ్ రెడ్డి, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి ఆదేశాలు మేరకు సమావేశం నిర్వహించి మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో మండల ఆర్ఓ ఉట్టి శ్రీనివాసులు, అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ , రాష్ట్ర ఓబిసి మోర్చా మెంబర్ రమణాచారి, అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పందరి మైనార్టీ నాయకురాలు షకీల బేగం. జిల్లా ఉపాధ్యక్షులు తిప్పలూరు రామసుబ్బారెడ్డి.. శ్రీనివాసులు రెడ్డి . బ్రహ్మయ్య. రవీంద్ర. గురయ్య. జయరాం, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత గడ్డపై సిపిఐకి 100 ఏళ్లు

జమ్మలమడుగు మేజర్ న్యూస్ :1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించి 2024 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూ ర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు పట్టణంలో ఘనంగా నిర్వహించినట్లు జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ తెలిపారు పట్టణంలోని పాత బస్టాండ్ లో ఉన్నటువంటి ఎద్దుల ఈశ్వర్ రెడ్డి విగ్రహం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు దండు రవి సిపిఐ జెండాను ఎగరవేశారు ఈశ్వర్ రెడ్డి కీ పూలమాలలు వేయడం జరిగింది.సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్బంధాలను నిషేధాలను అరెస్టులను జైలు తుపాకి తూటాలను ఉరికంబాలను లెక్కచేయకుండా జనంలో పోరాటం జైలలో పోరాటం చేసి రవి అస్తమించిన సామ్రాజ్యవాద బ్రిటీష్ పాలకొల్లు నుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్రభాగాన్ని నిలిచింది సిపిఐ. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజలు విముక్తి కోసం అనేక పోరాటాలు సాగించింది ఎర్రజెండా అని ఆయన అన్నారు. రాజభరణాల రద్దు భూ సంస్కరణ చట్టం సాధించింది ఎర్రజెండానని వారన్నారు. కార్మికుల పని గంటలు కలిసే విధంగా చట్టం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. సమాచారం చట్టం. తీసుకురావడంలో ఎర్రజెండా కీలకపాత్ర పోషించింది అన్నారు దళితులపై మహిళలపై మైనార్టీలపై సంఘ్ పరివార సాగిస్తున్న నరమేధానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి ఎర్రజెండా నేటికీ ఉద్యమి స్తుంది అన్నారు. జిల్లాలో విస్తారంగా లభ్యమయ్య ఖనిజనిక్షేపాల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే



100 సంవత్సరాలకు సరిపడా ముడి సరుకు అందుబాటులో ఉన్న పరిశ్రమల నెలకొల్పాడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారన్నారు. జిల్లాలో విలువైన ప్రభుత్వ వంక వాగు చెరువు రస్త అసైన్మెంట్ దేవదాయం ఇనాం వక్ష భూములు జాబితా నుండి 22ఏను సవరిస్తూ పేదలకు భూములను శాశ్వతంగా దూరం చేసే కుట్రలు బట్ట బయలుదేరింది ఎర్రజెండా నేనని వారన్నారు. ఈ నేపథ్యంలో శత వార్షికోత్స వం పురస్కరించుకొని డిసెంబర్ 28న జరుగు ప్రదర్శన బహిరంగ సభకు ప్రజానిక పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు కార్యక్రమంలో సిపిఐ నాయకులు రవి, లక్ష్మీనారాయణ, మధు, వెంకట రమణ, గురుస్వామి, లాల్‌బాషా, శ్రీనివాసులు, సుబ్బన్న, రవి, నాగేంద్ర, నారాయణ,సునీల్,

## కరెంటు చార్జీల బాదుడుపై నేడు వైయస్సార్ సిపి పోరుబాట

పులివెందుల మేజర్ న్యూస్ శుక్రవారం ఉదయం 10 గంటలకు కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై వైకాపా పార్టీ పోరు బాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదనమోహన్ రెడ్డి, ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డిలు హాజరై పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి మినీ సెక్రటేరియట్ దగ్గర ఉన్న కరెంట్ ఆఫీస్ వరకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జె సి ఎస్ ఇంచార్జిలు, యూత్ నాయకులు, కుల సంఘ నాయకులు ప్రతి ఒక్కరూ హాజరై పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకాపా పార్టీ పిలుపునిచ్చింది. ఉదయం 9 గంటలకు పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద అల్పాహారం ఏర్పాటు చేశారు తదుపరి ర్యాలీ నిర్వహణంలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

## మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన జీవోలు కూటమి ప్రభుత్వం అమలు చేయాలి: సిఐటియు డిమాండ్




జమ్మలమడుగు మేజర్‌న్యూస్: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర నాయకుల పిలుపులో భాగంగా ఈరోజు జమ్మలమడుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ యూనియన్ నాయకులు పారిశుద్ధ కార్మికులు స్థానిక మాస్టర్ పాయింట్ వద్ద నిరసన తెలిపారు. నిరసనలో మున్సిపల్ అధ్యక్షులు బి.నాగన్న, కార్యదర్శి సి.శేఖర్ సహాయ కార్యదర్శి మైఖేల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2018 లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే పారిశుద్ధ్య కార్మికులను అలాగే మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ సెక్షన్ లో పనిచేస్తున్న కార్మికులను కూడా పర్మినెంట్ చేస్తామని అన్నారు ఎలక్షన్ల ప్రచారంలో ఆ పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి చెప్పారు. 2019 లో వైయస్సార్ పార్టీ గెలిచి నాలుగు సంవత్సరాలు అవుతున్న మున్సిపల్ కార్మికులకు ఏ రకమైనటువంటి మేలు జరగకపోవడంతో రాష్ట్ర మున్సిపల్ యూనియన్ నాయకులు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు అప్పటి ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చారు. అనేక రకాల సమస్యలకు కార్మిక నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించే విధంగా జీవోలు తెచ్చారు.సాధారణ ఎలక్షన్లు రావడంతో ఆ జీవోలు అమలుకు నోచుకోలేదు మరి ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం నాయకులు కూడా 2024 ఎన్నికల ప్రచారంలో పారిశుద్ధ కార్మికుల సమస్యలు తీరుస్తామని చెప్పారు ఇప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల అవుతుంది పారిశుద్ధ కార్మికుల సమస్యలు గానీ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల సమస్యలు గానీ ఏ రకంగాను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటి కైనా మున్సిపల్ శాఖ మంత్రి త్వరగా స్పందించి మా సమస్యలు తీర్చాలని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన జీవోలు అమలు చేయాలన్నారు. పారిశుద్ధ కార్మికుల సమస్యల పట్ల ఈ కూటమి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు.

## కడప సంస్కృతి మరియు సంప్రదాయాలు గొప్పవి

కడప ఎడ్యుకేషన్: యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె. ఎల్. కృష్ణారెడ్డి ఐదు రోజుల యువత మార్పిడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారత ప్రభుత్వ నేయువ కేంద్ర ఆధ్వర్యంలో జ్యోతి అంతర్ జిల్లా యువత మార్పిడి కార్యక్రమాన్ని ప్రారంభించింది. కార్యక్రమ ముఖ్యఅతిథి యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మనందరం ఒకటే, వివిధ సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయని అన్నారు. విశాఖపట్నం యువత కడప జిల్లా చరిత్ర ప్రత్యేకతలను తెలుసుకోవడానికి ఇక్కడికి రావడం అభినందనీయమని అన్నారు. డిసెంబర్ 26 నుండి 30 వరకు యువత జిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తారని అన్నారు. ఇతర ప్రాంతాలలోని వారసత్వ భవనాలను చూడటం ద్వారా యువతకు సమాజం గురించి అవగాహన ఏర్పడుతుందని అన్నారు. అటువంటి కార్యక్రమాలు సమాజంలో పెరగడానికి సహాయపడతాయని అన్నారు. యూవీయూ కళాశాల ప్రిన్సిపాల్ రాఘునాథ రెడ్డి కడప జిల్లాలోని వారసత్వ భవనాల చరిత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. యూవీయూ రిజిస్ట్రార్ పుట్ట పద్మ, ముఖ్యంగా సాంస్కృతిక సంప్రదాయాల కోసం అటువంటి వేదికలను సృష్టించేటప్పుడు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కడప జిల్లాలోని వివిధ చారిత్రక ప్రదేశాలను యువత సందర్శించేలా ఏర్పాటు చేసినట్లు తెలిసింది. కోఆర్డినేటర్ నేషనల్ సర్వీస్ స్కీమ్ కడప బాంబుల భూమి కాదు కవుల నిలయమని ఆయన అన్నారు. వైఎస్ లక్ష్మి, యువ కేంద్ర అకౌంట్స్ అధికారి బాబు రెడ్డి, సిబ్బంది జాతీయ సేవా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా కమ్యూనిస్టు పార్టీ శత దినోత్సవం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ యర్రగుంట్ల మండల సమితి ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా మార్క్స్ భవన్ సిపిఐ కార్యాలయం యందు సిపిఐ సీనియర్ నాయకులు టిసిఓబుల్ రెడ్డి పతాకావిష్కరణ కావించాడు,ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన ఆవిర్భవించడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాలకు సంబంధించి వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరా టాలు కొనసాగించిందన్నారు నేటికీ బడుగులకు అండగా ఉన్నది ఎర్రజెండానే నని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మంజుల జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ చాంద్బాషా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎస్ రమేష్,ఆశా కార్యకర్తలు నాయకురాలు గంగమ్మ తదితరులు మాట్లాడుతూ ఇవాళ కార్మికులు కర్షకులకు అండగా ఉంటున్నది కమ్యూనిస్టు పార్టీ అని కమ్యూనిస్టు పార్టీ నూరు సంవత్సరాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పైన ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కోసం పోరాటాలు చేయాల్సి ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో మండల కార్యదర్శి భవాని శంకర్ జమ్మలమడుగు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎం నారాయణ నాయకులు ఈ శరత్ ఫోర్ వీల్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దానం గఫార్ రఫీ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## చౌక దుకాణం డీలర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



సంబేపల్లి, మేజర్ న్యూస్ మండలంలోని పలు గ్రామాల్లో శాశ్వత చౌక దుకాణాలకు ప్రభుత్వం డీలర్ల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తాహసీల్ధార్ వెంకటేశ్వర్లు తెలిపారు, గురువారం ఆయన మాట్లాడుతూ అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంబేపల్లి మండల పరిధిలో చేరువు క్రిందపల్లి– ఓసీ మహిళ, రేగడి గుంటపల్లె–బీసీ –డి, గు రిగింజకుంట బీసీ ఈ మహిళ, బోయపల్లి ఎస్సీ మహిళ, అడవి కమ్మపల్లి ఓసి మహిళ, ఎస్ సోమవరం ఓసి, దేవలంపేట ఎస్సీ,అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవా లన్నారు. ఇంటర్మీడియట్ పాసైన వారు 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గలవారు డిసెంబర్ 23 నుండి డిసెంబర్ 30 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## 28 వతేదీ శనివారం కృత్రిమ అవయవాల పంపిణీ



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని మన్నూరు జడ్పీహెచ్ స్కూల్లో గత రెండు నెలల కిందట సెప్టెంబర్ నెలలో జరిగిన విభిన్న ప్రతిభావంతుల పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 28వ తేదీన మన్నూరు జడ్పీహెచ్ స్కూల్ నందు జిల్లా సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో కృత్రిమ పరికరాలు అందించడం జరుగు తుంది. కావున అర్హులైన లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి ఉదయం 8 గంటలకు హాజరు అవ్వవలెనని విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఖాదర్ బాషా, సెక్రటరీ వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జనసేన నేత



ములకలచెరువు,మేజర్ న్యూస్ తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుంచి ఈసారి కరాటే జతీయ స్థాయికి సెలెక్షన్,ముగ్గురు బాలికలు సెలెక్ట్ అయ్యారు కే రేఖ, పి రాధ, కే ఐశ్వర్య వీరు గెలిచి మన నియోజకవర్గానికి స్కూల్‌కి ఎరు తీసుకుని రావాలని వారికి కావలసిన సదుపాయాల కొరకు జన సేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ వారి గెలుపు కోసం ఆర్థికంగా సహాయపడ్డారు. కార్యక్రమం లో హీరో షోరూం సూరి, ములకలచెరువు ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఆవుల శంకర, మెడికల్ స్టోర్ ఉత్తన్న , ప్రధాన కార్య దర్శి అంజి, పిటీఎం మండలాధ్యక్షుడు శంకర, పిటియం ఉపాధ్య క్షుడు సురేంద్ర, కందుకూరు అనిల్, పిటీఎంపవన్, అరుణ్ రెడ్డి, రాయపు కిరణ్ కుమార్, మండ్యం సుబ్రహ్మణ్యం,గౌర గణేష్, ఉదయ్, అలీఖాన్, గల్లా అంజి, వి మారుతి ప్రసాద్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంగవీటి చిత్రపటానికి పాలాభిషేకం



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు మార్కెట్ సమీపంలో ఉన్న వంగవీటి మోహనరంగ 36వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేసి వంగవీటి మోహనరంగ అభిమానులు, చలపతి. నాగేంద్ర ఎన్.హేమరాజ్ శ్రీనివాసులు రంగా యువసేన అధ్యక్షుడు మస్తాన్, సుబ్రహ్మణ్యం, మణి, శివకుమార్, వాసబాబు, చిన్న నార్జాల, నరేష్ రంగా అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పించడం జరిగినది.

## బొబ్బేజయమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన కస్తూరి



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబుల వారి పల్లి మండలంలోని వై కోటలో రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు బొబ్బే ధనుంజయ నానమ్మ బొబ్బే జయమ్మ ఇటీవల స్వర్గస్తులైనందున గురువారం నాడు వారి స్వగృహం నందు జరిగిన దశదిన కర్మ క్రియలలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కెజెపి రెడ్డయ్య, మాజీ జెడ్పిటిసి నాయుడోరి రమణ, రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు పులెల రమేష్, మాజీ సర్పంచ్ ముక్కర శంకరయ్య, రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నాగినేని సురేష్, రైల్వే కోడూరు నియోజకవర్గ ఆ.ర్టీ.ఎస్ కోఆర్డినేటర్ తుంగ నవీన్, చంద్రమౌళి తదితర నాయకులు పాల్గొన్నారు.

## భూములు లేని పేదలకు వెంటనే స్థలాలు ఇవ్వాలి : బికేయంయు



రైల్వేకోడూరు,మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు సందర్భంగా తాహసిల్దారు కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిరెడ్డి పల్లెలో గ్రామ పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శివాజీ నగర్ యానాదులు గత ఐదు సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు లేనివారు భూమిలేనివారు ఎన్నో సంవత్సరా లుగా అర్జీలు ్ర పరిష్క రించిన పాపాన పోలేదని వారన్నారు. పేదలు భూము లు కావాలని రెవెన్యూ సదస్సు సందర్భంగా బాలాజీ నగర్ శివాజీ నగర్ లో ఎస్టీలు సుమారు 70 కుటుంబాల వరకు భూమి లేని నిరుపేదలు జీవనం సాగిస్తున్నారని, వారికి ప్రభుత్వం భూమిని మంజూరు చేయవలసిందిగా కోరుకుంటున్నారు. భూములను పంచి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా తాహసిల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడమైనది. కార్యక్రమంలో ఓబులవారి పల్లి మండల కార్య దర్శు మల్లిక వెంకటరమణ, బాలిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వెలుగు సుబ్బయ్య, రేవతి, శివ లీల, దుర్గ డిహెచ్పిఎస్ నియోజకవర్గ నాయకులు కటారి గోపాల నాగరాజు నాయుడు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ 100 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గాలివీడు, మేజర్ న్యూస్ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గాలివీడులో సీపీఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు పార్టీ జండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు యోధులు అనేకమంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణప్రాయంగా అర్పించారన్నారు. భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పార్టీ అనేక పోరాటాలు చేసిం దన్నారు. నేటికీ కష్టజీవుల సమస్యల పోరాటం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తోందని గుర్తుకు చేశారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జక్కుల వెంకటేష్, సీపీఐ నాయకులు పురుంకృష్ణమూర్తి, భాస్కర్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 4న గోదా లక్ష్మీదేవి సమేత రంగనాధ స్వామి కళ్యాణం



నందలూరు మేజర్‌న్యూస్: రాజంపేట ఆండాళ్‌భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం 4 తేది శనివారం ఉదయం రాజంపేట బైపాస్ రోడ్ లోని కళాంజలి గార్డెన్స్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నందలూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఆలయం లో ప్రత్యేక పూజల అనంతరం రాజంపేట ఆండాళ్ భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వేద పండితులు అక్కరాజు శశిధర్ శర్మ నేతృత్వంలో కళ్యాణ మహోత్సవం వేద మంత్రములతో మంగళ వాయి ద్యాల మధ్య అన్నమాచార్య సంకీర్తనలతో భక్తుల గోవింద నామ స్మరణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణం జరుపనున్నట్లు తెలిపారు. ఉదయం షోడశోప చారములతో గోపూజ,తులసి పూజ,విష్ణు సహస్ర నామ పారాయణం,స్వామి వారికి అమ్మవారికి ఎదుర్కోలు మహోత్సవం అనంతరం ఉదయం 10–45 ని?ల నుండి శ్రీ గోదా మహాలక్ష్మి సమేత రంగనాథ స్వామి కళ్యాణం నిర్వహించనున్నారు. కళ్యాణంలో పాల్గొనే పెండ్లి కాని యువతీ, యువకులకు సర్వదోషములు తొలగి సత్వర వివాహం జరగాలని వారికి కళ్యాణ వేదిక వద్ద కళ్యాణ కంకణములు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు తెలుగు గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత గురుశ్రీ వెంకటేశ్వర్లు కోటపాటి గోవిందదాసు తన బృందంతో అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించనున్నారు.భక్తాదులందరూ స్వామి వారి కళ్యాణం తిలకించి కార్యక్రమం జయప్రదం చేయ వలసినదిగా నిర్వహకులు కోరారు.

## మునిసిపల్ అధికారులకు ప్రోటోకాల్ తెలియదా...?

### - 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానా ఆగ్రహం



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : ప్రోటోకాల్ నిబంధన మునిసిపల్ అధికారులకు తెలియదా అని 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురు వారం మదనపల్లె మునిసిపల్ సాధారణ,వార్షిక బడ్జెట్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ షేక్ షబాబా మాట్లాడుతూ ఇటీవల తమ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారం భోత్సవానికి నిబంధనల ప్రకారం తనను పిలవకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు.ఈ అంశాన్ని గతంలో పలుమార్లు మునిసిపల్ సమావేశాల్లో ప్రస్తావించినా అధికారుల తీరులో మార్పు రాకపోవడం శోచనీయమన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వార్డులో ప్రభుత్వ కార్యక్రమం జరిగితే ఆ వార్డు కౌన్సిలర్ తప్పనిసరిగా ఉండాలని, అయితే కార్యక్రమాలకు పిలచకపోవడం అవమానించినట్లేనన్నారు.14వ వార్డు కౌన్సిలర్ వ్యాఖ్యలతో ఇతర కౌన్సిలరర్లు ఏకీభవించి, ఇక మీదటైనా వార్డుల్లో జరిగే కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలు పాటించే విధంగా అధికారులను ఆదేశించాలని ఛైర్ పర్సనుకు విజ్ఞప్తి చేశారు.

## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



సంబేపల్లి, మేజర్ న్యూస్ నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు, గురువారం నాగిరెడ్డిగారిపల్లి, గ్రామం అన్నప్పగారిపల్లెలో నూతన బోరును వేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్నప్పగారిపల్లిలో గత కొన్నేళ్లుగా సమస్య ఉండడంతో గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి నూతన బోరు వేయమని సంబంధిత అధికారులుకు తెలియజేశారు కార్యక్రమంలో టీడిపి నాయ కులు యువగలం మండిపల్లి సిద్ధారెడ్డి, నరసింహనాయుడు టీడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లిలో మతసామరస్యం వెల్లివిరియాలి : ఎమ్మెల్యే



మదనపల్లె,మేజర్ న్యూస్ : బుధవారం రాత్రి అనుకోని సంఘటన జరిగి మదనపల్లి ప్రశాంతతకు భంగం కలిగే పరిస్థితి నెలకొన్న సమయంలో సమన్వయంతో వ్యవహరించిన అయ్యప్ప స్వామి మాలధారణలో ఉన్న వెంకటేష్ స్వామి ఇంటికెళ్లివెళ్లి సంఘీభావం తెలిపి మతసామరస్యానికి, మదనపల్లి ప్రశాంతతకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు. కూటమి నేతలు హిందూ సంఘాలతో కలిసి గురువారం బొంగు బజారులోని వెంకటేష్ స్వామి ఇంటికి వెళ్లిన షాజహాన్ బాషా వెంకటేష్ స్వామితోపాటు పెద్దఎత్తున వచ్చిన అయ్యప్పలతో మాట్లాడుతూ మతసామరస్యాన్ని మదనపల్లి ప్రశాంతతను కాపాడే బాధ్యత అందరిపై ఉందని ఇందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని,తెలుగుదేశం ప్రభుత్వంలో మతసామరస్యం కాపాడే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుంటున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు జరగటం బాధాకరమని ప్రజలందరూ సమన్వయం పాటించి శాంతిని కాపాడేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్. సేతు,బిజెపి నాయకులు ఎల్లంపల్లి ప్రశాంత్,జర్నన్ రాజు,తెలుగుదేశం నాయకులు కౌన్సిలర్ నాగార్జున బాబు,బెల్లె రెడ్డి ప్రసాద్,నాదెళ్ల శివప్రసాద్,షంషీర్, బీదం గురునాథ్ యాదవ్, జీవీ నాయుడు, అయ్యప్ప స్వామి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు బాలు యాదవ్, జెసిబి వేణు,మాకినేని చంద్రశేఖర్‌నాయుడు, కత్తి లక్ష్మన్న, చిన్న మహేష్, సందీప్, రఘుపతినాయుడు, నౌషాద్ బాషా,గౌస్ ఆజం,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,డాన్స్ రెడ్డి, నవీన్ చౌదరి, రమేష్‌నాయుడు, శ్రీరామ వినోద్, విజయమ్మ, కొత్త ఇండ్లు దొరస్వామి,బావాజాన్,నాయి బ్రాహ్మణ సంఘం మంజునాథ్, ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్‌కు చైర్ పర్సన్, కౌన్సిలర్లు ఆమోదం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రూ.69.55 కోట్ల అంచనాతో మదనపల్లి మున్సిపాలిటీ 2025-26 వార్షిక బడ్జెట్ రూపొందించారు. గురువారం మున్సిపాలిటీ నందు జరిగిన సాధారణ వార్షిక బడ్జెట్ సమావేశం లో 2025-26 చైర్ పర్సన్ మనూజా రెడ్డి, కౌన్సిలర్లు ఆమోదించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి బడ్జెట్ దోహదపడుతుందన్నారు.ఆదాయ,వ్యయాలను సముతుల్యం చేసి మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు.వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేయాలని తెలిపారు. రాజకీయాల కతీతంగా పనిచేసి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఆయన కౌన్సిలర్లకు సూచించారు.అనంతరం చైర్పర్సన్ వి.మనూజా రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో వివిధ అంశాలకు సరిపడే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగిందని, ఇందుకు కౌన్సిలర్లు ఆమోదం తెలపడం శుభ పరిణామమన్నారు. వార్డులన్నింటికీ సమానంగా బడ్జెట్ కేటాయించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డుల్లో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని,వీధి కుక్కల సమస్య ఎక్కువైందని,బోరు మోటార్లు పనిచేయడం లేదని,ప్రోటోకాల్ నిబంధన పాటించడం లేదని తదితర సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నింటిని అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే,చైర్ పర్సన్ ఆదేశించారు.

# పీలేరు విద్యుత్ డివిజన్ ప్రగ్రతిపై సమీ సమావేశం

పీలేరు మేజర్ న్యూస్ విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ పీలేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో పీలేరు విద్యుత్ డివిజన్లోని పీలేరు, గుర్రంకొండ, కలికిరి, కలకడ, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల క్షేత్రస్థాయి అధికారులతో ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించి ఈ క్రింది విధంగా తెలియజేశారు. గృహ విద్యుత్ బిల్లులు తగ్గించుటకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా గృహములకు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకొనుటకు ఒక కిలో వాట్ సామర్థ్యంకు 30 వేల రూపాయలు, రెండు కిలో వాట్స్ సామర్థ్యం కు 60 వేల రూపాయలు మూడు కిలో వాట్స్ సామర్థ్యం కు 78 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం రాయితీ అందిస్తుందని అంతేకాక రాయితీ పోను మిగిలిన మొత్తం కు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు ఇస్తుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా విద్యుత్ వినియోగదారులను చైతన్య పరచాలని అధికారులను ఆదేశించారు. పగటిపూట వీధిలైట్లు వెలగకుండా తగు చర్యలు తీసుకోని విద్యుత్ వద్రా ను అరికట్టాలని హెచ్చరించారు.

**విద్యుత్ చౌర్యాన్ని అరికట్టండి**

వినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలోని సిబ్బంది, అధికారులు వారితో మమేకమై మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలని తెలియజేశారు సంస్థ నెలరోజుల ముందు విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులకు సరఫరా చేసి మరొక నెల రోజులు గడువిచ్చి బిల్లు కట్ట మంటుంది అంటే మొత్తము రెండు నెలల గడువు వినియోగదారానికి ఇస్తుంది, విద్యుత్ బకాయిల వసూళ్లలో రాజీ వద్దు దయ చూపించే స్థితిలో లేము, విద్యుత్ బకాయిలు వసూలు పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ బకాయిలు చెల్లించని వారి విద్యుత్ కనెక్షలను తొలగించాలని ఆదేశించారు. నెలవారి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. లోవోల్టేజి సమస్యలు రాకుండా తగినన్ని కొత్త ట్రాన్స్ఫర్స్ట్ చేసుకుని తగు చర్యలు



తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. నాణ్యమైన నిరంతర విద్యుత్ ప్రజలకు అందించాలని తెలియజేశారు. ట్రాన్స్ఫార్మర్ వైఫల్యాలు అధికంగా ఉన్నాయి వీటిని తగ్గించాలని హెచ్చరించారు. ప్రతి సిబ్బంది నెలకు నాలుగు ట్రాన్స్ఫార్మర్ల చొప్పున నిర్వహణ పనులు చేయాలని ఆజ్ఞలు జారీ చేశారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటు, విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేసి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు.....తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోండి. లక్ష్యాలను నిర్దేశించు కుని పని చేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయి. పనితీరు మెరుగుపడకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీలేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చంద్రశేఖర్ రెడ్డి గారు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అమీర్ భాష, శివయ్య, ఎఇ లు, జేఈలు, అకౌంట్స్ వారు తదితరులు పాల్గొన్నారు.

# చేసే పనులను బట్టే ఫలితాలుంటాయి



రాజంపేట, మేజర్ న్యూస్ ప్రతి ఒక్కరూ తమ తమ గుణాలను అనుసరించి పనులను నిర్వర్తిస్తారని, వారు నిర్వహిం చిన పనులను బట్టే ఫలితాలు ఉంటా యని తిరుమల తిరుపతి దేవస్థాన ములు హిందూ ధర్మ ప్రచార పరి షత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు.పట్టణ పరిధి లోని ఆర్టీసీ బస్టాండు ఎదురుగాగల ఎర్రబల్లి కోదండ రామాలయంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమా లు జరుగుతున్నాయి. జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి. గోపి బాబు పర్యవేక్షణలో జరుగుతున్న కార్యక్రమంలో గంగనపల్లి వెంకటరమణ గురువారం భగవద్గీత విశిష్టత పైన ధార్మికోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులందరూ ధర్మబద్ధంగా ఎవరి పనులను వారు నిర్వర్తించాలని కానీ దాని ఫలితం అంతా తనకే చెందాలని మాత్రం పనులు చేయకూడదని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉల్లంగి నాగరాజు, మడితిపి నరసింహ, పి.వి. నరసయ్య, కేతినేని వెంకట కృష్ణ య్య, పిచ్చిరాజు, పంతులు బాబు, పబ్బులేటి సరస్వ తమ్మ, జక్కల ఇందిరమ్మ, మలరాజు, రమణమ్మ ఆలయ పూజారులు శర్మ, కోదండరాం పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు ఏపీవోగా మృత్యుంజయ

రైల్వేకోడూరు(రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలో ఉపాధి హామీ ఏపీవోగా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఏపీవోగా మృత్యుంజయ నాయుడు గురువారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ వృత్తికి న్యాయం చేస్తానని మృత్యుంజయనాయుడు తెలిపారు. ఉమా మహేశ్వరరావుకు ఇంతవరకు ఎక్కడ పోస్టింగ్ కేటాయించలేదు. పోస్టింగ్ లేటు అవుతుందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

# సిపిఐ శత జయంతి ఉత్సవాలు



రైల్వేకోడూరు,మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. రైల్వేకోడూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాల సందర్భంగా రైల్వేకోడూరు పట్టణంలో పార్టీ ఆఫీసు దగ్గర ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మాదరాజు గంగాధర్ జెండాను ఎగరవేడు జరిగినది టోల్గేట్ దగ్గర జెండాను నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఎగరవేయడం జరిగినది ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య, మాదరాజు గంగాధర్, మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తర ప్రదేశ్లోని కాన్పూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసం హరించు కోవాలని అన్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐటియుసి ఏపీ ఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి, రైల్వేకోడూరు మండల సహాయ కార్యదర్శిలు, మొగిలి వినయ్, గంగపూర్ తేజకుమార్, రైల్వే కోడూరు మండల కార్యవర్గ సభ్యులు ఇంద్రాణి, దుర్గ, సుధీర్ పాల్గొన్నారు.

# వార్డు సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి



మదనపల్లె,మేజర్ న్యూస్ : వార్డులలో నెలకొన్న సమస్యలపై అధికా రులు దృష్టి పెట్టాలని మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపల్ సాధారణ,వార్షిక బడ్జెట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన వార్డు పరిధిలో రెండు తాగునీటి బోరు మోటార్లు పని చేయడం లేదని, ఇదే విషయాన్ని గతంలో అధికారులకు తెలియజేశామని, ఇంతవరకు వాటిని మరమ్మతు చేయలేదన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని,దీనికి నివారణ చర్యలు చేపట్టా లన్నారు. దీనిపై షాజహాన్ బాషా ఎమ్మెల్యే స్పందిస్తూ వార్డుల్లో నెలకొన్న సమస్య లను మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. కౌన్సిలర్లు సమావేశాల్లో తీసుకొచ్చే సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వి.మనూజ రెడ్డి రెడ్డి, కమిషనర్ ప్రమీల పాల్గొన్నారు.

# కందిలో కాయ తోలుచు పురుగులను నివారించుకోవాలి

## వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి



ముద్దనూరు మేజర్ న్యూస్: ప్రస్తుతం కంది పంట పూత, మొగ్గ, కాయ దశలో ఉందని ఈ దశలోనే కంది కంది పంటలో కాయ తొలిచుపురుగు అధికంగా కనిపిస్తోందని, రైతులు అప్రమత్తంగా ఉండి ఈ కాయతోలుచు పురుగు నివారణ పై జాగ్రత్తలు తీసుకోవాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలం, ఉప్పలూరు రైతు సేవా కేంద్రం పరిధిలోని కోనాపురం గ్రామంలో ఆహారం మరియు పోషకాల భద్రత అలాగే జాతీయ మిషన్ వంట నూనెలు మరియు నూనె గింజలు పథకం క్రింద ఎంపిక చేసిన రైతులకు ఖరీఫ్ కంది పంట లో శిక్షణా కార్యక్రమం నిర్వహించి సలహాలు సూచనలు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కంది పంటను రైతులతో కలసి పరిశీలించగా కంది పంట పూత,మొగ్గ ,కాయ దశలో ఉందని తెలిపారు.కాయ తోలుచు పురుగు అధికంగా కనిపిస్తోందన్నారు.పూత, కాయ లో బూజు పట్టి, గూడు ఏర్పరచుకొని కాయ ను మొత్తం తినివేసి నష్ట పరుస్తుందని తెలిపారు. దీని నివారణకు వేప నూనె 5 యమ్.యల్.ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి అని అన్నారు. ఫ్లూ బెండమైడ్ (ఫేమ్) ఒక లీటరు నీటిలో 0.5 యమ్.యల్ లేదా కోరాజిన్ అనే మందు 0.6 యమ్.యల్. ను అలాగే 13.0.45 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది అని తెలిపారు.పూత దశలో పంట ను సున్నితమైన యాజమాన్య పద్ధతులను పాటించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి తద్వారా అధిక ఆదాయం పొందాలి అని రైతులకు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు నూనె గింజల సాగు ను పెంచి అధిక దిగుబడులు సాధించేందుకు ఎన్నో రకాల ప్రోత్సహకాలు రైతులకు అందిస్తోందన్నారు . కార్యక్రమంలో గ్రామ ఆర్.యస్ కె.సిబ్బంది.యన్.రామ సుంధర్ రెడ్డి,యస్.వెంకట రమణ, మరియు గ్రామ రైతులు పాల్గొన్నట్లు వ్యవసాయ అధికారి వివరించారు.

# స్వచ్ఛ బద్వేల్ సాధనకై అధికారులు అందరూ సహకరించాలి..!

## కమీషనర్ నరసింహారెడ్డి




బద్వేల్ మేజర్ న్యూస్ . బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లోని వార్డులలో విరివిరిగా మొక్కలు నాటి స్వచ్ఛ బద్వేల్ సాధనకై అధికారులు అందరూసహకరించాలనిబద్వేల్ మున్సిపాలిటీ కమిషనర్ నరసింహారెడ్డి కోరారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయము నందు గురువారం మెప్మా సి ఎం ఎం , సి ఓ లు, మరియు ఆర్పీలతోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్మాట్లాడుతూ మునిసిపాలిటీ లో చెట్లు నాటేందుకు అధికారులు ప్రతి ఒక్కరి చేత మొక్కలు నాటించి స్వచ్ఛ బద్వేల్ కు సహకరించాలన్నారు.అదే విధంగా తమ పరిధిలో నీ తమ వంతు బాధ్యతగా ప్రతి ఆర్.పి.తమ పరిధిలో వుండే వారికి మొక్కలు నాటేల అవగాహన కల్పించి అవకాశం వున్న ప్రతి చోట వారిచే స్వచ్ఛందంగా మొక్కలు నాటించేలా సరిత తీసుకోవాలన్నారు. నాడు నాటిన మొక్కలురాబోయే తరాలకు కలుషితం లేని స్వచ్ఛమైన గాలిని అందించేలా దాహెూహపడతాయన్నారు . రేపటి తరాల యువతరం కోసము వారి ఆరోగ్య దృష్టి కొరకు ప్రతి ఒక్కరూమొక్కలు నాటడాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ బద్వేల్ కొరకు ఫారెస్ట్ సిబ్బంది సహకారంతో మొక్కలు నాటే వారికి మొక్కలు సరఫరా చేయడానికి పురపాలక సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది పూర్తి సహకారం అందిస్తారన్నారు. అదే విధంగా హౌసింగ్ కాలనీలలో ఇంటి నిర్మాణాల కొరకు ఆర్థికంగా వెనకబడి లేఔట్ లలో ఇల్లు నిర్మించుకోలేని లబ్దిదారులకు ఎస్ ఎల్ ఎఫ్/టిఎల్ఎఫ్/బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఇల్లు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కోరారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ పొదుపు సంఘాలలో చేర్చి పొదుపు సంఘాలను బలోపేతం చేయాలని తెలిపారు. పురపాలక సంఘంలో గల 14000 మంది ఎస్ హెచ్ జిమెంబెర్స్ వున్నారు.ముందుగా వారు ఇంటిపన్నులు చెల్లించాల న్నారు. బాడుగకు వుంటే యజమానులతో మాట్లాడి చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పురపాలక సంఘంలోని పన్ను బకాయిదారులకు వడ్డీ లేకుం డా పన్నులు చెల్లించే అవకాశం ఉందని పన్ను బకాయి దారులకు తెలియజేసి అన్నీ రకాల పన్నులు చెల్లించేలా మెప్మా సిబ్బంది కృషి చేయా లన్నారు. అదేవిధంగాపిఎంఎవై 2.0 స్కీమ్ ద్వారా నూతన గృహ నిర్మాణల కొరకు మీ పరిధిలోని వార్డు సచివాలయంలో ఉన్న వార్డు ఎమినిటీస్ సెక్రెటరీ వద్ద/ హౌసింగ్ ఆఫీసు/ స్వంతంగా తెలిపిన లింక్ ద్వారా అవసరం అయిన డాక్యు మెంట్ జిరాక్స్ కాపీలను అందచేసి ఈ డిసెంబర్ 30వ తేది లోపల నమోదు చేసుకోవచ్చన్నారు.గతంలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమం నందు లేఔట్ లలో ఇంటి స్థలం వచ్చి ఇల్లు మంజూరు కానీ వారు నమోదు చేసుకోవచ్చు స్వంత హౌస్ సైట్ అనగా రిజిస్ట్రేషన్ సైట్, డికెట్ పట్టా (అనుబంధ ఫారం వాళ్ళ పేరుపైన కూడా డూప్లికేట్ నివారించుటలో భాగముగా ఉండాలి.) స్థలం కలిగి ఉండి ఇల్లు కట్టుకోదల చిన వారు మరియు స్థలం లేని వారు కూడా దరఖాస్తు నమోదు చేసుకోవచ్చును.సమావే శంలో కమీషనర్ తో పాటు సిఎం ఎంగోపి నాథ్ పురపాలక రెవిన్యూ సిబ్బంది , సీఓలు, ఆర్.పిలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

వేంపల్లె మేజర్ న్యూస్: రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముత్తుకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామ సభలో దాదాపు 700 ఎకరాలకు ఒన్ బి, ఆడంగల్ రావడం లేదని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి దృష్టికి రైతులు తెచ్చారు. ఓన్ బీ, ఆండగల్ రాని కారణంగా ఇన్సూరెన్స్ కు చెందిన భీమా చెల్లించేం దుకు పలువురు రైతులు అవస్థలు పడుతున్నట్లు గ్రామ సభలో అధికారులకు తెలిపారు. అలాగే క్రాఫ్ రుణాలకు రెన్యూవల్ చేయాలన్నా రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే వలన రైతులకు ఇబ్బందులు వచ్చినట్లు చెప్పారు. రైతుల సమస్యలు పరిష్కారం చేసేందుకు గ్రామాల్లో రెవెన్యూ సభలు పెట్టి రైతుల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు రెవెన్యూ అధికారులను గ్రామాలకు పంపినట్లు చెప్పారు. రెవెన్యూ అధికారులు కూడ రైతులు ఇచ్చిన పిర్యాదులను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం తహశీల్దారు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పిర్యాదు చేసిన సమస్యలకు జనవరి 1 వ తేదీ తర్వాత పరిష్కారం చూపుతామని చెప్పారు. అలాగే రెవెన్యూ సిబ్బందికి రైతులు కూడ సహకరించాలని చెప్పారు. భూ సమస్యలు ఉన్నప్పుడు



రైతులు కూడ సహకరిస్తేనే త్వరితగతిన సమస్యలు పరిష్కరం అయ్యేందుకు అవకాశం ఉందని చెప్పారు. అనంతరం రైతులు భూ సమస్యలకు చెందిన వినతి పత్రాన్ని తహశీల్దార్ హరినాథ్ రెడ్డికి అందజేశారు. ఈ గ్రామ రెవెన్యూ సదస్సులో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నామా వేమ కుమార్, డక్కా రమేష్, గ్రామ రైతులు పక్కిరారెడ్డి, లక్ష్మినారాయణ, జయరాం, శ్రీనువాసులు రెడ్డి, రోషిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సర్వేయర్ గంగయ్య, విఆర్ఓలు పాల్గొన్నారు.

# స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం పూర్తి చేస్తాం

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ హామీ



పులివెందుల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ పులివెందుల పర్యటనలో భాగంగా నిర్వహించిన ప్రజా దర్బార్ లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మరియు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వెంకటనారాయణ, సుబ్బారెడ్డి లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం సహాయం కొరకు విన్న వించారు. ఈ సందర్భంగా కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్వహిస్తున్న నేత్ర సేకరణ, విద్యార్థులకు, మహిళలకు, యువతకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ, కోవిడ్ లో చేసిన సేవలను, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలను తదితర ప్రజాహిత కార్య క్రమాల గురించి సొంత భవన నిర్మాణం కొరకు చేస్తున్న ప్రయత్నాలను వైయస్ జగన్ కి వివరించారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ని అభినందించారు. నూతన భవన నిర్మాణం కొరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి, భవన నిర్మాణం పూర్తి చేసేందుకు అలాగే సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు బండారు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు.

# ఆరోక్య డైరీ మిల్క్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన ఆరోక్య డైరీ మిల్క్ సెంటర్ ను స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ప్రారంభించారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈ డైరీ నందు పాలు, మజ్జిగ, పెరుగు, వెన్న, నెయ్యి, ఐస్ క్రీమ్, ఐస్ క్రీమ్ కేకులు తదితర పాల పదార్థాలు నాణ్యమైన, సరసమైన ధరలకు లభించునని నిర్వాహకులు ఎదురు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ ఆరోక్య డైరీ మిల్క్ సెంటర్ పోరుమామిళ్ళకు రావడం మంచి పరిణామం అన్నారు. దీనిని ఈ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో బద్వేల్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండలం ఉపాధ్యక్షులు సీఎం భాష, చిన్న రాజశేఖర్ ,రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాశ్ రెడ్డి, బోర్ వెల్స్ రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోమన్నూతల గ్రామంలో రెవెన్యూ సదస్సు




లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని కోమన్నూతల గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ కార్య క్రమం లో తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతులకు సొంత గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కరించేలాచేయడం ఎంతో మంచి అవకాశం ఇది అని రైతులకు వివరించారు. కోమనూతల పంచాయతీ సంబంధించి 9 అర్జీలు వచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ సమస్యలు వీలైనంత తొందరలో పరిష్క రించేలా చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, ఏ ఎస్ ఓ, శశిధర్ రెడ్డి, వీఆర్వో, మనోజ్, విలేజ్ సర్వే సమరసింహారెడ్డి, విఏఏలు, ఆ గ్రామాల రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధ్యానంతో ప్రయోజనాలు మెండు

కడప ఎడ్యుకేషన్: మన మనస్సు ఆందోళన నుండి విముక్తి పొందేలా ప్రశాంతత, శాంతి ధ్యానం వల్ల కలుగుతుందని దివ్య బాబాజీ సుషుమ్నా క్రియా యోగా ఫౌండేషన్ కో–ఆర్డినేటర్ అల్లూరి ఉమాదేవి, ప్రతినిధి మాధురి లక్ష్మి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో కుల సచివులు ఆచార్య పి పద్మ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుషుమ్నా క్రియ అనేది 4రకాల ధ్యానాల కలయిక అని వివరించి అవగాహన కల్పిం చారు. ధ్యానం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. కళ్ళు కాకుం డా కనుబొమ్మల మధ్య దృష్టి కేంద్రీకరించాలని, శ్వాసపై దృష్టి నిలపాలని సూచిం చారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో మైథిలి మాట్లాడుతూ మానసిక పరిశుభ్రతకు ఇది ఒక ముఖ్యమైన పద్ధతన్నారు. ప్రశాంతతతో కూడిన మనస్సు, ఏకాగ్రత, అవగాహన స్పష్టత, సమాచార అభివృద్ధి, మానసిక నైపు ణ్యాలు ధ్యానం వల్ల వృద్ధి చెందుతాయన్నారు. వసతి గృహంలో విద్యార్థులచే ధ్యానం చేయించారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి డా.అనూ ప్రసన్న విద్యార్థులు, సిబ్బంది , వసతి గృహ కార్మికులు పాల్గొన్నారు.

# ఎఫ్ డీ పి డిజైన్ థింకింగ్ ఇన్నోవేషన్‌పై సదస్సు

చింతకొమ్మదిన్నె : మేజర్ న్యూస్,స్థానిక కె యస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ వారూ సమస్య–ఆధారిత డిజైన్ థింకింగ్ ఇన్నోవేషన్ పై 5–రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం ఈనెల 26 నుండి 30 డిసెంబర్ వరకూ నిర్వహిస్తున్నారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెంగళూరుల్ స్టార్టప్ ఎనాబెలర్ ఎన్ ఎస్ ఆర్‌సిఈఎల్ఐఐఎ,షేక్ యాసిన్ షరీఫ్ మాట్లాడుతూ డిజైన్ థింకింగ్.ప్రాక్టికల్ అప్రోచ్,అబ్జర్వేషన్ మెథడ్స్,డేటా సేకరణ,కేస్ స్టడీ,టీమ్ ప్రెజెంటేషన్ మీద విశ్లేశత్మక వివరణ ఇచ్చారు. కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ఐడియా జనరేషన్ వర్క్ షాప్, ఇన్నోవేటివ్ సొల్యూషన్ డెవలప్మెంట్స్ స్టూడెంట్ రీసెర్చ్ సెంటర్ వంటి డిజైన్ థింకింగ్ ప్రాక్టికల్ సెషన్స్ మరిన్ని పెరగాలని కోరారు. ప్రోగ్రామ్ కన్వీనర్లు మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ విజయ కిషోర్ మాట్లాడుతూ ప్రొటో టైప్‌డిజిటల్ టూల్స్, యూజర్ టెస్టింగ్ మెథడ్స్, ప్రొటోటైప్ రిఫైనే మెంట్, వంటివి ఈ సదస్సు ద్వారా తెలుస్తుందన్నారు.డీన్ ఆర్‌డీ డాక్టర్ ఎంవీ నారాయణ మాట్లాడుతూ డిజైన్ థింకింగ్ ప్రోగ్రామ్ సొల్యూషన్ డెవలప్మెంట్స్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ఎస్మూర్తి, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. మధుసూధన్ రెడ్డీ, పీ.సుబ్బారాయుడు,వివిధ కాలేజెస్ నుంచి ఫ్యాకల్టీ హాజరయ్యారు.

# పోరుమామిళ్లలో సిపిఐ శత జయంతి వేడుకలు




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పేద,బడుగు బలహీన, వర్గాల కోసం, కార్మిక, కర్ష కుల పక్షాన ,స్వాతంత్ర పోరాటంలో అగ్రస్థానంలో భారత కమ్యూనిస్టు సీపీఐ పార్టీ ఉన్నదని, సిపిఐ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ , ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో పేదల పక్షాన నిలబడి, కార్మికుల పక్షాన పోరాటం చేయడం, పేదల కోసం గూడు, గూడు కోసం ఉద్యమాలు చేయడం, ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం చట్టాలు తీసుకురావడం, స్వాతంత్ర పోరాటంలో జైలు జీవితం గడిపి ప్రాణాలు అర్పించి , భారతదేశ చరిత్రలో ఓట్లు సీట్ల కోసం కాకుండా ప్రజలే ఊపిరిగా, ఉద్యమమే పోరాటంగా పనిచేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు.సీపీఐ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో పురుడు పోసుకొని, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారత దేశం లో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి మిఠాయిలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కోడూరు కేశవ,జాకోబ్, సనమాల చెన్నయ్య, సునీల్, ఫిరోజ్, వీరయ్య, నారాయణ, అస్సాన్ వల్లి, బెల్లం బాషా, రవీంద్ర, చంద్ర, షాహిదా, మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ



జమ్మలమడుగు మేజర్: రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, చేనేత కార్మికులందరికీ ఉచిత కరెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆంధ్రప్రదేశ్ సంఘం కడప జిల్లా అధ్యక్షుడు సిరివెళ్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జమ్మలమడుగులో ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతి పెద్ద రంగం చేనేత రంగ అని , చేనేత కార్మికులు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేనేత కార్మికులకు హ్యాండ్లూమ్ వారికి 200 యూనిట్లు, పవర్లూమ్ కార్మికులకు 500యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, అలాగే చేనేత కార్మికుల తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని, చేనేత కార్మికులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, చేనేత కార్మికులు అందరికీ కడప జిల్లాలో గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గుర్తింపు కార్డు లేక చేనేతకార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమావేశంలో చేనేత కార్మిక నాయ కులు వెంకట రమణ, మధు, శ్రీనివాసులు, గురుస్వామి, రాంప్రసాద్ పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

పులివెందుల మేజర్ న్యూస్ సిటీ మిషన్ మేనేజర్ – మెప్మా–పులివెందుల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని వివిధ రకాలైన సేవలు అందించే వారు అనగా ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ఏసి, గీజర్, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ రిపేర్ చేసేవారు, బ్యూటీషియన్ చేసేవారు, పెయింటింగ్, వాటర్ ప్యూరిఫైయర్, లాండ్రీ, డేటా ఎంట్రీజాబ్, హౌస్ కీపింగ్ గృహోపకరణాలు తయారు చేసేవారు మొదలగు సేవలు చేసే వారందరికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ను ఎన్ఎస్‌డిసి ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్‌తో పాటు అర్హత పొందిన వారికి హోమ్ ట్రయాం గిల్ ఫ్లాట్ ఫారం ద్వారా వీరిని ఆన్ బోర్డ్ చేయుట ద్వారా జీవనోపాధి కలిగిం చబడును. కావున పైన తెలిపిన సేవలు అందించేవారు ఆసక్తి కలిగిన అభ్యర్థులు 26.12.2024 నుంచి 30.12.2024 వరకు మెప్మా విభా గం పులివెందుల పురపాలక సంఘంలో మీ వివరాలు నమోదు చేసుకోవలసి నదిగా కోరడమైనది. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 7901610316, 7901610287, 7901610290, 9848528887

# ఘనంగా వంగవీటి రంగ వర్ధంతి వేడుకలు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణ మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు వంగవీటి రంగా ఎనలేని సేవలు చేశారని, అటువంటి మహనీయుని వర్ధంతి సందర్భంగా ఆయను స్మరించుకోవడం మా అందరి అదృష్టం అన్నారు. ప్రతి ఒక్క యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు తోట వెంకటయ్యా, కూల్ డ్రింక్స్ షాప్ వెంకటసుబ్బయ్య, భైరవ స్వామి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నరేష్, చెన్ను రమణ, చొక్కం లక్ష్మణరావు, జనసేన నాయకుడు లక్ష్మయ్య, నగిరి రమణయ్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొడితే కఠినచర్యలు : ఎస్పీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : చిన్నపాటి వివాదాన్ని కావాలనే పెద్దది చేసేం దుకు కొంతమంది ప్రయత్నించారని,అలాంటి 50మందిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం మదన పల్లెకు వచ్చిన ఎస్పీ రాత్రి జరిగిన ఘటనపై డిఎస్పీ కొండయ్య నాయుడు, సీఐ రామచంద్రను వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా సంయమనం పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం ఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లెలో మత విద్వేషాలు రెచ్చగొడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. బాధితుడే తమకు న్యాయం జరిగిందని చెప్పినా కూడా వినకుండా కొంతమంది స్టేషన్ వద్దకు వచ్చి గొడవకు దిగడం,ఒక హొటల్ ధ్వంసం చేయడం జరిగిందని వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సీసీ కెమెరాల పుటేజీలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా అయ్యప్ప భక్తులు కాకుండా ఇతరులు ఎవరెవరు గొడవలో ఉన్నారో గుర్తిస్తున్నామన్నారు.ఇరు వర్గాలు సంయమనం పాటించాలని ఎస్పీ తెలిపారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ కొరకు యువత దరఖాస్తు చేసుకోండి...!

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్ టౌన్ మేజర్‌న్యూస్ .బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని యువతి యువకులునైపుణ్యాభివృద్ధి శిక్షణ కొరకు యువత దరఖాస్తు చేసుకోవాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి కోరారు. ఈ శిక్షణా కార్యక్రమం నందు ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రీషి యన్, ఏ.సి, గ్రైండర్,వాషింగ్ మిషన్‌ల మెకానిక్‌లు బ్యూటీషియన్ పనులు చేసే వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ కొరకు యువతి యువకులకుదరఖాస్తులు ఆహ్వానించ డమైనది అన్నారు. వీరికి సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు అర్హత పొందిన వారికి హోం ట్రయాంగిల్ పాట్ల్ ఫాంతో ఆన్ బోర్డు చేయుట ద్వారా జీవనోపాధి కల్పించడం జరుగుతుంది. కావున పైన తెలిపిన ఆసక్తి గల అభ్యర్థులు 26/12/2024 నుండి 30/12/20 24 లోపు బద్వేల్ పురపాలక సంఘంలోని మెప్మా సెక్షన్ నందు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవాల్సిన అభ్యర్థులు వారికి సంబంధించినఆధార్ కార్డు జిరాక్స్ రేషన్ కార్డ్ జిరాక్స్ బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ పాన్ కార్డు జిరాక్స్ జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పురపాలక సంఘలోని యువత ఈ అవకాశాన్నిసద్విని యోగం చేసుకోవాలన్నారు.

# పెద్ద చెప్పలి హైస్కూల్‌లో ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభం



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం మండల పరిధి లోని పెద్ద చెప్పలి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు తన తండ్రి తాము చదివిన పాఠశాల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని దాదిరెడ్డి పల్లె గ్రామానికి చెంది న శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. గురువారం పెద్ద చెప్పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఉచిత వాటర్ ప్లాంట్‌ను యోగి వేమన్న యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సులర్ కళావతి మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఇదే పాఠశాలలో చదివారని తాను తన తమ్ముడు తన చెల్లెలు అందరూ కూడా ఇదే పాఠశాల చదివామని ప్రస్తుతము అందరము వివిధ హోదాలలో ఉన్నత స్థానంలో ఉన్నామని ఆయన తెలిపారు. పాఠశాలలో నీటి సమస్య ఉందని తెలుసుకొని ఈ పాఠశాలలో విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకొని ఉపాధ్యాయ బృందానికి చెప్పగా వారి సహకారంతో ఏర్పాటు చేశామన్నారు ప్రతి ఒక్కరూ మీరు ఉన్నత స్థానాలకు చేరినప్పుడు మీరు చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక విధంగా సహాయ పడాలని వారు తెలిపారు అదేవిధంగా ప్రతి సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానం వచ్చిన విద్యార్థిలకు 5116 లో నగదు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని ఇప్పటినుంచి 10వ తరగతిలో ప్రథమ స్థానం వచిన విద్యార్థిని ఉన్నత చదువులు చదివించేందుకు మేము బాధ్యత తీసుకుంటామన్నారు ఈ పాఠశాలకు ఏ అవసరమొచ్చిన సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు కార్యక్రమంలో ఎంఈఓ సుభాషిని చంద్రకాంత్ రెడ్డి డాక్టర్ మాధవి ప్రధానోపాధ్యాయుడు ఓబుల్ రెడ్డి పాఠశాల కమిటీ చైర్మన్ పుల్లారెడ్డి. వేణుగోపాల్ రెడ్డి నారాయణ పాల్గొన్నారు.

# విష ప్రచారాలు మానుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

7 గంటల సమయం పట్టడం అంటే దారి పొడవునా రైతులు,ప్రజలు అభిమానాలు ఆయన కోసం ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు.ప్రతి ఒక్కరినీ ప్రేమగా ఆప్యాయంగా పలకరిస్తూ వారితో ఫోటో దిగుతూ వారి భాగోవులు తెలుసుకుంటూ ముందుకు వెళుతున్నారని అన్నారు. నిజంగా ఏబీఎన్ చానెల్ కు గానీ టివి5 కు గానీ ధైర్యం ఉంటే పులివెందుల పార్టీ కార్యాలయానికి వచ్చే చూడాలని లేనివి ఉన్నట్లుగా అవాస్తవమని మండిపడ్డారు పిరికిబంధ చర్య అని మండిపడ్డారు. ఉదయం నుండి రాత్రి వరకు ఆయన కోసం వచ్చిన అభిమానులను కార్యకర్తలను కలిసి వెళ్లాలని ఎంతో ఓపికగా ఆయన ఉన్నారని రాత్రి 8 గంటల వరకు కూడా పార్టీ కార్యలయంలో బారులు తిరారని అన్నారు. అంతటి ఓపిక ను ఉన్న వ్యక్తిని నేను ఎప్పుడూ చూడలేదని సతీష్ రెడ్డి అన్నారు.

# కిషోర్ వికాసం బాలికల సంపూర్ణ ఆరోగ్యం, రక్షణే ధ్యేయం

### ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి వై. సుభాషిని




నందలూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కిషోర్ వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని నందలూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి వై సువాసిని అధ్యక్షతన నిర్వహించారు. అందులో భాగంగా సిడిపిఓ మాట్లాడుతూ బాలికల గ్రూపులను ఏర్పాటు చేసి అందులో బాలికలకు సంబంధించిన బాల్య వివాహాలు, లింగ వివక్షత, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా బడి మానువేసిన బాలలకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా తల్లిదండ్రులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసుకోనీ బాల్య వివాహాలు జరగకుండా పూర్తిస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి టీచర్లకు, మహిళా పోలీసులకు , ఆశలకు ఏ కార్యక్రమం లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. మండల ఎంపీడీవో మాట్లాడుతూ స్కూల్ మానివేసిన పిల్లలను తిరిగి స్కూళ్లకు పంపించే కార్యక్రమం చేసి వారి యొక్క ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలని సూచించారు. నందలూరు మండలం డాక్టర్ మాట్లాడుతూ కిషోర్ బాలలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం అందే విధంగా చూడాలని, పరిశుభ్రత గురించి వారికి తెలియ జేయాలని సూచించారు. కార్యక్రమంలో సిడిపిఓ, ఎంపీడీవో , డాక్టర్లు సూపర్వైజర్లు , అంగన్వాడీ టీచర్లు, డిసిపిఓలు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్ట లేని వని, రోజూ ఎన్నో జీవితాల్లో ఆరోగ్య దీపాలను వెలిగిస్తున్నారని యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్. సురేష్ పేర్కొన్నారు. మదనపల్లె పట్టణంలో పారిశుధ్య సేవలు అందిస్తున్న కార్మికులకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏఆర్.సురేష్ రెయిన్ కోట్లు అందజేయ డం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు నడిచే దేవుళ్లని కొనియాడారు.మన అందరి ఆరోగ్య బాధ్యతలు వారే మోస్తున్నారన్నారు. పరిశుభ్రతకు మనవంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించగలిగిన వారమవుతామన్నారు.ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్త ఉంచాలని,అలాగే ఇళ్లలోని చెత్తను తడి,పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయా లన్నా రు. మన ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో డి.ఎం.అభినయ కాంత్ పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోందిలో ఈ పంట నమోదు ప్రాముఖ్యత

పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం బావికాడపల్లి పంచాయతీలోని రామలింగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రబీ కు సంబంధించిన ఈ పంట నమోదు రైతులందరూ కూడా చేయించుకోవాలని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి పి. మస్తాన్ మాట్లా డుతూ రైతులందరూ కూడా పకృతి వ్యవసాయం చేయాలని రైతులకు చెప్పడం జరిగింది. మీ కుటుంబానికి సంబంధించి కూరగాయలు ఆకుకూరలను పకృతి వ్యవసాయ పద్ధతిలో పండించుకొని తినడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకో వచ్చని తెలియజేయడం జరిగింది ప్రకృతి వ్యవసాయం లో ద్రవ జీవామృతం ఘనజీవా మృతం కషా యాలు వాడడం వలన పురుగులు, తెగుళ్లను నివారించు కోవచ్చు ఈ విధంగా చేయడం వలన ఖర్చులు తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకో వచ్చు అని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది పి హెచ్ ఎ ఉదయభాను మరియు రైతులు పకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు

### గాంధీ విగ్రహం ముందు సీపీఐ నాయకుల నిరసన



గాలివీడు, మేజర్ న్యూస్ ఆర్అండ్‌లో నిరుపేదల రేకుల షెడ్లు తొలగించినట్లే ధనికుల భవంతులు కూడా తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనువాసులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ నాయ కులతో కలసి పట్టణంలోని గేటు నాలుగురోడ్ల కూడలిలో సర్వే నంబర్ 2266 లో వివాదాస్పదమైన ఆర్ అండ్ బీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్అండ్‌బీలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాల తొలగింపు లో నిరుపేదల గుడిసెలు గంటల వ్యవధిలోనే తొలగించిన అధికారులు అదే చోట ఉన్న ధనవంతుల భవనాలను ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నిం చా రు. దీనివెనుక రాజకీయ శక్తులు ఉన్నాయా? లేక అధికారులు అమ్ముడు పోయా రా? అంటూ ధ్వజమెత్తారు.వెంటనే కలెక్టర్ స్పందించి ధనవంతుల భవనాలు కూడా తొలగించి మొత్తం 1.80 యకరాల భూమిని స్వాధీనం చేసుకుని ప్రభు త్వానికి ఆదాయం వచ్చే విధంగా కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.అంతేగాక దశాబ్దాలుగా అక్కడే నివాసం ఉన్న నిరుపేదలకు గూడు లేకుండా చేసిన అధికారులు వారికి ప్రత్యామ్నాయం చూపాలన్నారు.లేని పక్షంలో బాధితుల తరపున రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జక్కుల వెంక టేష్, సీపీఐ నాయకులు పురుం కృష్ణమూర్తి, భాస్కర్ యాదవ్, అంజి, జగన్ బాబు, సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్ విద్యార్థి ఇటుకుల రూపకల్పనకు పేటెంట్ హక్కులు



కురబలకోట, మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజ నీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీ రింగ్ విభాగము వారికి పేటెంట్ హక్కులు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ సివిల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న కె.అనిత, డాక్టర్ నక్కీరన్ జి,విభాగాధిపతి డాక్టర్.దీపాంకర్‌రాయ్ బి.టెక్ చివరి సంవత్సర విద్యార్థి ఏ.వైష్ణవిలు (గ్రిప్ టైట్) ఇంటర్ లాకింగ్ ఇటుకల రూప కల్పనపై పేటెంట్ హక్కులను సంపాదిం చినట్లు ఆయన అన్నారు.ఈ పద్ధతి ద్వారా తయారు చేయబడిన ఒకదానికొకటి సరిపోయే ఇటుకలను గోడలు, తోట పడక లు, మార్గాలు, అంచులు, పునాదులు, అంతర్గత, బాహ్యగోడలను నిలుపుకోవ డానికి ఉపయోగించవచ్చునని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఇందులో వివిధ ఆకారాలలో ఇటుక లను తయారుచేసి,మనం నిర్మిచి గోడలకు బలం చేకూరేలా తయారుచేయ డానికి ఈ పేటెంట్‌ను వాడుతామని, ఈ పద్ధతు లు సివిల్ ఇంజనీరింగ్ కొత్త టెక్నాలజీగా మన కేంద్ర ప్రభత్వంచే గుర్తింపు లభించిందన్నారు. పేటెంట్ హక్కులను అందుకున్న సివిల్ అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అభినందనలు తెలియజేశారు.

# రైతులకు సోలార్ లైట్ ట్రాప్స్ పంపిణి



సంబేపల్లి, మేజర్ న్యూస్ ఐసీఐసీఐ ఫౌండేషన్ సిఎస్ఆర్ ఆక్టివిటీస్ లో భాగంగా మన అన్నమయ్య జిల్లాలో వివిధ మండలాలలో పని చేయడం జరుగుతుంది. సంబేపల్లి మండలంలోని గుంణిగుంట్ల గురిగింజ కుంట పంచాయతీ రైతుల ఆదాయం పెంచుతు ఖర్చు తగ్గించడం కోసం, సోలార్ లైట్ ట్రాప్స్, బిట్టరీ స్పేర్స్, బయో ఇపుట్స్ ఉపాధి పరికరాలు ఇవ్వడం వలన పంట నష్ట తగ్గుతుంది. భూమి లేని వారికీ నాటికొళ్ళు ఇవ్వడం వలన వాటి ద్వారా ఆదాయం పెరుగుతుంది. రైతుల పొలాలలో ఇంకుడు గుంతలు, పరం పాండ్స్, బోర్ వెల్ రీఛార్జ్ ప్రజలకు అందరికోసం కమ్యూనిటీ లెవెల్ పాండ్స్ రీఛార్జ్ చేయడం వలన బుగర్భజలాలు పెరుగుతాయి అని ఐసీ ఐసీఐ ఫౌండేషన్ దేవలెప్మెంట్ ఆఫీసర్ రాజేశ్వరి తెలియజేయడం జరిగింది. అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు కళాశాలలు రైన్ వాటర్ యూనిట్, ప్లాంటే షన్ కార్యక్రమాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ దేవలెప్మెంట్ ఆఫిసర్ ఎం రాజేశ్వరి, సిబ్బంది ధరనేశ్వరి, సునీత, వెంకట కూమర్, మధుసూదన్ పాల్గొనడం జరిగింది.

# 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ



ములకలచెరువు, మేజర్ న్యూస్: తంబళ్లపల్లి నియో జక వర్గం ములకల చెరువు మండ లంలో రైల్వే గేటు వద్ద పాత హైవే రోడ్డులో భారత కమ్యూ నిస్టు పార్టీ జెండా ఆవిష్క రణ జరిగింది. కార్యక్రమంలో భాగం గా సిపిఎం మండల అధ్యక్షుడు కదిరి అంజనప్ప మాట్లాడుతూ సిపిఐ సిద్ధాం తాలతో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలో అడుగు పెట్టి పేదల పక్షాన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరా డే జెండా ఎర్రజెండా, ఎంతోమంది భూ పోరాటాలు చేసి అమరులై ఉన్నారు వారి త్యాగ ఫలితమే ఈ ఎర్ర జెండా. దేశంలో దోపిడీదారులను తరిమికొడతా మని భారత కమ్యూనిస్టు పార్టీ హెచ్చరిస్తుందన్నారు. కార్యక్రమం లో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా నాయకులు మంత్రాల రమణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నిజాముద్దీన్, రైతుసంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,కార్యదర్శి కదిరిరమేష్ బాబు, డప్పు కళాకారుల సంఘంరెడ్డప్ప, టిచంద్ర, టి భాస్కర్, పి చంద్ర, సుబ్బన్న, శంకరమ్మ, లక్ష్మీదేవి, అంజనమ్మ, ఎల్లప్ప, పాపులమ్మ, కనకమ్మ, షేక్ నజీమా, కార్యకర్తలు ప్రజలు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

## ఇసుకను వ్యాపారాలకు తరలించవదటూ ఆందోళన

వీరబల్లి ,మేజర్ న్యూస్ వీరబల్లి మండల కేంద్ర సమీపంలోని మాండవ్య నది నుండి గురువారం ఇసుకను దూర ప్రాంతాలకు తరలిస్తు భారీగా సొమ్ము చేసుకుంటున్న 40 ట్రాక్టర్లను సమీప రైతులు అడ్డుకున్నారు. ఇప్పటికే గత నెల నుంచి ఇసుక దూర ప్రాంతాలకు తరలించేసారని తెలిపారు. ఆగ్రహానికి గురైన మాండవ్య నదికి ఇరువైపులా ఉన్న పొలాల రైతులు ఇసుక ట్రాక్టర్లు మాండవ్య నదిలోకి వెళ్లిన వెంటనే రహదారిని మూసివేసి మామిడి తోటకు ఉన్న గేటుకు తాళం వేయడంతో ఆరు గంటల పాటు ఇసుక ట్రాక్టర్లు మాండవ్య నదిలో నుండి బయటకు రాకుండా నిలిచిపోయాయి. ఇసుక రవాణాతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని దీంతో పంట పొలాలకు సాగునీరు లేక వీరబల్లి టౌన్‌కు సంబందించిన వాటర్ స్కీమ్ నుంచి కూడ త్రాగు నీరు లేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు.ఇసుకను మండల పరిధిలోకి కాకుండా రాయచోటి, తదితర దూర ప్రాంతాల కు ప్రతిరోజు వందల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుకను రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా రంటూ రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి దూర ప్రాంతాలకు ఇసుక తరలించకుండా అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాస్ పోర్ట్ పోయినది

రైల్వేకోడూరు పట్టణం, ఆర్ఎస్ రోడ్డులో నివాసముంటున్న టంగు టూరి రవితేజ తండ్రి సుబ్బరాయుడుఅను నా యొక్క X8363306 నంబర్ గల పాస్ పోర్ట్ అక్టోబర్ 10, 2024 సంవత్సరంలో మా స్వగృహం నుండి జిరాక్స్ నిమిత్తం రైల్వేకోడూరు పట్టణంలోకి వెళ్తుండగా మార్గ మధ్యంలో పోయి నది. కావున ఎవరికైనా దొరికినచో సమాచారం అందించ గలరని మనవి. ఫోన్: 9542000818


# టీఎన్టియుసిలో చీలికలు తెచ్చే ప్రయత్నాలు మానుకోండి

## టీఎన్టియుసి గౌరవ అధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్ హితవు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె టమోటా మార్కెట్‌లో దశాబ్దాలుగా కార్మికుల ఐక్యతతో ఏర్పాటు అయిన టీఎన్టియుసి కాదని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేరుతో చీలికలు తీసుకు రావడం సహించమని,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సైతం నూతన కమిటీ ఏర్పాటుకు మద్దతు ఇవ్వలేదని టమోటా మార్కెట్ టీఎన్టియుసి గౌరవ అధ్యక్షులు ఎస్ఏ.మస్తాన్ స్పష్టం చేశారు. గురువారం టమోటా మార్కెట్లో టీఎన్టియుసి గౌరవ అధ్యక్షులు ఎస్ఏ.మస్తాన్,కమిటీ సభ్యులు, కార్మికులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి టమోటా మార్కెట్ టీఎన్టియుసి ప్రెసిడెంట్ రామయ్య,వైస్ ప్రెసిడెంట్ రసూల్, సెక్రెటరీ మహబూబ్ బాషా, జాయింట్ సెక్రటరీ చలపతి, సభ్యులు షామీర్,మురాషా, అసీఫ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఎ.మస్తాన్ మాట్లాడుతూ తెలుగునాడు ట్రేడ్ యూనియన్ నిబంధనలకు అనుగుణంగా నూతన కార్యవర్గం ఎన్నిక చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటీవల కొంతమంది స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేరుతో టమోటా మార్కెట్లో టీఎన్టియుసి కమిటీ ఏర్పాటు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని,వెంటనే ఎమ్మెల్యే షాజహాన్ బాషా ను సంప్రదించడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా నూతన కమిటీ ఏర్పాటు చేయడానికి ఎలాంటి మద్దతు ఇవ్వ లేదని తమకు స్పష్టం చేశారని వివరించారు. కేవలం ఎమ్మెల్యే పేరుతో టీఎన్టియుసి అంటూ దందలు చేయడానికే ఇలా చేస్తున్నారని, కార్మికులు మోసపోవద్దని కోరారు.మదనపల్లె టమోటా మార్కెట్ టీఎన్టియుసి దశాబ్దాల క్రితమే ఏర్పడిందని,దీనిపై రాష్ట్ర టీఎన్టియుసి అధ్యక్షులు రఘు రామ కృష్ణంరాజు దృష్టి తీసుకుని వెళ్ళడం జరిగిందని, ఆయన కూడా తమకే సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఇంటి పట్టాలు,ఇండ్లు,పించను అంటూ మోసం చేసే వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.మదనపల్లె టమోటా మార్కెట్ టీఎన్టియుసి కమిటీ మరింత బలోపేతం చేయడానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో త్వరలోనే పెద్ద సమావేశం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో టమోటా మార్కెట్ టీఎన్టియుసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో 11వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ ఆకస్మిక మృతి



రాజయ్య (ఫైల్)

రైల్వేకోడూరు(రూరల్) మేజర్‌న్యూస్. రైల్వే కోడూరు మండలంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ రాజయ్య (50) ఎస్‌పిఎస్‌పి హెడ్ కానిస్టేబుల్ తాడేపల్లిలో పనిచేస్తూ గురువారం ఆకస్మికంగా మృతి చెందినట్లు మృతిని బంధువులు తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి భార్యతో వీడియో కాలు మాట్లాడుతూ తనకు మోషన్స్ అవుతున్నాయని చెప్పడంతో రాజయ్య భార్య జాగ్రత్త చూపించుకోమని చెప్పడంతో తనతో పాటు పనిచేస్తున్న పోలీసులు ఆయనను విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్‌కి తరలించారని అయితే అప్పటికే రాజయ్య మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించినట్లు మృతుడు బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతి చెందిన వార్త తెలుసుకున్న అంబేద్కర్ నగర్ వాసులలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అప్పయ్య రాజుపేట రెవిన్యూ సదస్సులో 32 అర్జీలు




పుల్లంపేట, మేజర్‌న్యూస్ అప్పయ్యరజుపేట పెరియవరం గ్రామములో తహసీల్దార్ అరవింద్ కిషోర్ అద్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించటమైనది. సదరు గ్రామ సభలో మొత్తం 32 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. ఇందులో రెవెన్యూ కి సంబంధించి 22 అర్జీలు, రేషన్ కార్డులు 3,పెన్షన్ 5, ఎంపీడీవోకి సంబంధించి 2 అర్జీలు వచ్చాయని వారు తెలియజేశారు. వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సర్వే డిపార్ట్మెంట్, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# దివంగత వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి

## పూల రమేష్ దివ్యాంగులకు బ్యాగుల వితరణ ... విలక్షణ ప్రజానాయకుడు వంగవీటి రంగా

## రాష్ట్ర కాపు సంఘం నాయకులు ముళ్లపూడి నాగేశ్వరరావు





పులివెందుల మేజర్ న్యూస్ స్వర్గీయ వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో అమ్మ సేవాసమితి అధ్యక్షులు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంగా సంస్మరణ సభకు ముఖ్య అతిథిగాహాజరైన నాగేశ్వరరావు, జిల్లా కాపునాడు అధ్యక్షులు సమతం రాము, పులివెందుల బలిజసంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్ తదితరులతో కలిసి శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి రంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం రంగా పవిత్రఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం అమ్మసేవాసమితి అధ్యక్షులు పూల రమేష్ బాబు సమకూర్చిన లగేజ్ బ్యాగులను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. 36 సంవత్సరాల తరువాత కూడా రంగా మీద చెరగని అభిమానంతో పులివెందులలో ఆయన సంస్మరణ సభను ఏర్పాటు చేసి, దివ్యాంగులకు చేయుతనందించిన పూలరమేష్ బాబు మిత్రబృందాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు నాయకులను పులివెందుల బలిజసంఘం ఆధ్వర్యంలో దుశ్శాలు వాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం దివ్యాంగులకు మాంసాహార పోషికాహారంతో కూడిన (బిర్యానీ) అన్నదానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కడపజిల్లా బలిజ, కాపుసంక్షేమసంఘం కన్వీనర్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రమణ దివ్యాంగుల శిక్షణాకేంద్రానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్య క్రమంలో వికలాం గుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘు నాథరెడ్డి, కడప జిల్లా కాపునాడు అధ్యక్షులు సమతం రాము, ఉపాధ్య క్షులు వెంకటేష్, పులివెందుల శ్రీకృష్ణదేవరాయ బలిజసంఘం అధ్యక్షులు గురుప్రసాద్, కార్యదర్శి ఆంజనేయులు, సింహాద్రి పురం మండల బలిజసంఘం అధ్యక్షులు రాఘవేంద్ర, పులివెందుల విద్యాప్రదాత దొరస్వామి నాయుడు మనవడు శివశంకర్ నాయుడు, సంఘ కార్యవర్గసభ్యులు సాగర్ బాబు, కృష్ణయ్య, పెద్దవీరయ్య, బ్యాటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎంపీ సొంత నిధులతో కంపచెట్లు తొలగింపు



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని లింగాల ఎస్సీ కాలనీలో ఈ మధ్యకాలం జరిగిన సంఘటనలో భాగంగా కాలనీవాసుల పులులు, అని కొంతమంది మరియు అయినాలు అని ఫారెస్ట్ అధికారులు కాలనీలో సంచరించిన నట్టు విషయం అందరికీ తెలిసినదే ఆ కాలనీవాసులు వాటిని చూసి ఆ కాలనీలో దట్టమైన ముళ్లపదుల లోకి అవి పోగా భయభ్రాంతులకు గురవుతున్నంగా బుధవారం మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరియు కడప ఎంపీ అవినాష్ రెడ్డి వెళుతుండగా లింగాల కాలనీవాసులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి తెలుపగా ఆయన ఎంపీ అవినాష్ రెడ్డికి తెలుపగా కాలనీలో ముళ్లపదలు ఎక్కువగా ఉండడంతో ఆ కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ కాలనీలో ముళ్లపదులు పీకిస్తే బాగుంటుంది అన్న అని అడిగిన వెంటనే ఎంపీ అవినాష్ రెడ్డి సొంత నిధులతో గురువారం జెసిబి పెట్టించి ఎస్సీ కాలనీలో కంప చెట్లు తొలగిస్తున్నట్టు కాలనీవాసులు ఎంత సంతోషంగా ఉందన్నారు.ఈ కంప చెట్లు తొలగించడం రెండు రోజులపాటు ఉంటుందని రవి, మరియు,కాలనీవాసులు తెలిపారు.

# ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిని కలిసిన సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ



కడప సిటీ మేజర్ న్యూస్ రాష్ట్రస్థాయి విలీనం తర్వాత ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగేలా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ అధికారులను కలుస్తామని, ముఖ్యమంత్రి గారి దృష్టికి సమస్యను తీసుకెళ్తామని లిపశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డిలి అన్నారు. ఆయన నివాసంలో లిసేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ రఘునాథరెడ్డి, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి, ఏపీజీబీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ లతోలి కూడిన ప్రతినిధి బృందానికి ఆయన ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆనాటి రాయలసీమ గ్రామీణ బ్యాంక్ మరో రెండు గ్రామీణ బ్యాంకులతో విలీనమై ఏపిజిబి కడప హెడ్ క్వార్టర్స్ గా తన ప్రస్థానం మొదలుపెట్టిందని, అప్పుడు నుంచి ఇప్పటివరకు ఏపీజీబీది విజయగాథే అని అన్నారు. సొంతభవనం, 1400 కోట్ల రూపాయల మిగులు, దేశంలో ఎక్కడా లేని ఆర్బిఐ ఆమోదించిన చెస్ట్ సౌకర్యం, 552 బ్రాంచ్ కార్యాలయాలు, రైతులే నిర్మించి ఇచ్చిన ప్రజాభవనాలు ఏపీజీబీ ప్రత్యేకత అని అన్నారు. సాంప్రదాయం ప్రకారం చూసినా, కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ మార్గదర్శకాలు ప్రకారం చూసినా రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించడం న్యాయమని ఆయన అన్నారు.